

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





మంగళవారం 5 నవంబర్ 2024 పేజీలు 10


## ప్రజావాణి ఫిర్యాదులను

# త్వరితగతిన పరిష్కరించాలి

## మేయర్ గద్వాల్ విజయలక్ష్మి





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు.జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి నగరం నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి మేయర్ జిహెచ్ఎంసి ఉన్నతాధికారులతో కలిసి విజ్ఞప్తులను స్వీకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఆయా అధికారులకు సమస్యల పరిష్కారానికి ఆదేశించారు.ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను ఆయా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు ఎలాంటి జాప్యం లేకుండా సమస్యను పరిష్కరించి సంబంధిత ఆర్జీదారులకు తెలియజేయాలన్నారు. పరిష్కారం కానట్లయితే అందుకు గల కారణాలు తెలుపుతూ లిఖిత పూర్వకంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా ఐదు విన్నపాలు రాగా సంబంధిత అధికారులకు పరిష్కారానికై పంపించడం జరిగింది. మిగతా 2లో

## స్కూల్ గేట్ మీద పడి విద్యార్థి మృతి





హయత్ నగర్, మేజర్ న్యూస్: స్కూల్ గేట్ మీద పడి విద్యార్థిని మృతి చెందిన ఘటన హయత్ నగర్ లో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ ముదిరాజ్ కాలనీ కి పాలకుంట చందు సరోజ ల కొడుకు విజయ్ (5) హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్నారు. సోమవారం పాఠశాల తరగతులు అయిపోయిన తర్వాత సాయంత్రం పాఠశాల గేటు వద్ద ఆడుకుంటుండగా విరిగి విద్యార్థిపై పడింది. ఈ ప్రమాదంలో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని చిన్నారిని వనస్థలిపురం ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన డాక్టర్లు అప్పటికే ఆ విద్యార్థి మృతిచెందినట్లు తెలిపారు. బాలుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## అభివృద్ధి పనులలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే

# కఠిన చర్యలు

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- కెపిహెచ్బి నేతాజీ పార్క్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అధికారుల నిర్లక్ష్యంతో అభివృద్ధి పనుల్లో జ్యాప్యం చేస్తున్నారని , ప్రజాసమస్యలను అనుగుణంగా పనులు చేయడంలేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.బాలాజీ నగర్ డివిజన్ కెపిహెచ్బి కాలనీ ధనలక్ష్మి సెంటర్ నేతాజీ పార్కు నందు అభివృద్ధి పనులు ఆగిపోయాయని పార్కులో పారిశుద్ధ్యం, ఎలక్ట్రిసిటీ, ఇంజనీరింగ్ పనులు పెండింగ్ లో ఉండడంవల్ల అభివృద్ధి పనులు ఆగిపోయాయని స్థానికులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు. మిగతా 2లో

## డా. ఎఎస్ రావును ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి : ఎమ్మెల్యే



కాప్రా,మేజర్ న్యూస్ : డాక్టర్ ఎఎస్ రావును ప్రతి ఓక్కరు అదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కోన్నారు.సోమవారం సౌత్ కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో డాక్టర్ ఎఎస్ రావు జయంతి వేడుకల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరైనారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎఎస్ రావు శాస్త్రవేత్తగా ఎలక్ట్రానిక్స్ రంగానికి చేసిన సేవలు ఆయన కోనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పోరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్ రెడ్డి,మాజీ కార్పోరేటర్ కొత్త రామారావు,కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాఘవరెడ్డి,నాయకులు యాదగిరిరావు,రమేష్,సంతోష్ తదితరులు పాల్గోన్నారు.


సంవత్సరికం



D.O.D.
07-11-2023

కీ॥శే॥ శ్రీమతి పుల్లూరి వాసవి గారు
తేది: 18-11-2023 నాడు స్వర్గస్థులైనారు
(కీ. శే పీచర చోక్కరావు ప్రమీల గోవర్ధనగిరి రెండో కూతురు
కీర్తిశేషులు పుల్లూరు వెంకట నారాయణరావు శ్రీమతి సౌభాగ్యవతి పెద్ద కోడలు )

2024 నవంబర్ 6,7 తేదీలలో, మ॥ గం॥ 1.00 గంటకు

సంవత్సరీకం

మా ఇంటి వద్ద
మా నివాసం 3-6-7441, 13వ వీధి
హిమాయత్ నగర్‌లో జరుపబడును

వాసవి ఆత్మకు శాంతి చేకూర్చాలని మనవి
సౌభాగ్యవతి వైఫ్ ఆఫ్ లేట్ పీ.వి. నారాయణరావు

ఇట్లు
కుమారుడు : పి. సంకీర్త్
భర్త : రాజేశ్వరరావు

సెల్ నెంబర్లు 9248457987,8106029639

### ప్రజావాణి ఫిర్యాదులను
# త్వరితగతిన పరిష్కరించాలి

**మొదటిపేజీ తరువాయి...** జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 35 విన్నపాలు రాగా అందులో అత్యధికంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి 19 ఫిర్యాదులు రాగా, ఈ.ఎన్.సి విభాగానికి 3, ట్యాక్స్ సెక్షన్, యు.బి.డి, శానిటేషన్ విభాగాలకు 2 చొప్పున, సి.ఎం అండ్ హెచ్.ఓ, ఎలక్ట్రికల్, ఎల్.డబ్ల్యు,ఎస్, వెటర్నరీ, హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్.ఎస్.బి, ఎల్.ఏ.ఓ, ఐటీ విభాగాలకు ఒకొక్కటి చొప్పున విన్నపాలు వచ్చాయని తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 80 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 42, శేరిలింగంపల్లి జోన్ లో 13, సికింద్రాబాద్ జోన్ లో 9, ఎల్బీనగర్ జోన్ లో 11, చార్మినార్ జోన్ లో 5 ఫిర్యాదులు అందగా ఖైరతాబాద్ జోన్ లో ఎలాంటి ఫిర్యాదులు రాలేదు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, రఘు ప్రసాద్, నళిని పద్మావతి, సత్యనారాయణ, యాదగిరి రావు, గీత రాధిక, పంకజ, సరోజ, యు బి డి డైరెక్టర్ శ్రీనివాస్, అడిషనల్ సి సి పి గంగాధర్, ఏ సి పి సుదర్శన్, సి ఈ భాస్కర్ రెడ్డి, వాటర్ వర్క్స్ డి జి ఎం సాయి రమణ, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ ఎస్ ఈ కృష్ణ రావు, ఈ ఈ పి వి రమణ, రాజేశ్వర్ రావు, డిప్యూటీ సి ఈ పనస రెడ్డి, చీఫ్ వెటర్నరీ డాక్టర్ అబ్దుల్ వకీల్, జేసి వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే
# కఠిన చర్యలు

**మొదటిపేజీ తరువాయి...** స్థానికుల ఫిర్యాదు మేరకు మాజీ కార్పొరేటర్ బాబురావు తో కలిసి నేతాజీ పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా నేతాజీ పార్క్ నందు పనుల్లో అధికారులు జాప్యం చేయడం వల్లనే పనులు జరగడంలేదని ఎమ్మెల్యే అన్నారు. వాకింగ్ చేసుకునే వారికి అనుకూలంగా వాకింగ్ ట్రాక్ సరిగా లేదనీ ఎలక్ట్రిసిటీ వల్ల పార్కులో సరైన లైటింగ్ లేకపోవడం, గత కొన్ని నెలలుగా పారిశుద్ధ్య కార్మికులు ఎక్కడి చెత్తను అక్కడే ఉంచి నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారని అధికారులు నిర్లక్ష్య వైఖరికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారులందరూ సమన్వయం చేసుకొని 15 రోజులలో పార్క్ లో ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు నేతాజీ పార్క్ అందుబాటులో ఉండే విధంగా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు , కూకట్ పల్లి నియోజకవర్గం, కో ఆర్డినేటర్ సతీష్ ఆరోరా , ప్రభాకర్ గౌడ్ జిహెచఎంసి అధికారులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

### దిశా సమావేశానికి అధికారులందరు తప్పని సరిగ్గా సంసిద్ధంగా ఉంచాలి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈనెల నవంబరు,8వ తేదిన నిర్వహించే దిశ సమావేశంనకు జిల్లా అధికారులు తమ శాకలద్వారా అమలు చేస్తున్న పలు కార్యక్రమాలకు సంబంధించిన నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ జిల్లా డెవలప్‌మెంట్ కో-ఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (దిశా) సమావేశం బేగంపేట్‌లోని హోటల్ ది ప్లాజా (తెలంగాణ టూరిజం) గ్రీన్ ల్యాండ్స్‌లో నవంబరు,8న ఉదయం 10.30 గంటలనుంచి సాయంత్రం 5.00 గంటలవరకు నిర్వహించడం జరుగుతుందని,అధికారులందరు తమ నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని ఆయన అధికారులను ఆదేశించారు.



కాప్రా,మేజర్ న్యూస్..పవిత్ర కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా సోమవారం కమలానగర్ లోని శ్రీసహస్ర లింగేశ్వరస్వామి ఆలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు సురేష్ శర్మ,దిలిప్ శర్మ,అప్పశర్మ,ఆలయ ఈవో శ్రీనివాసరావు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ పూజ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ కొత్త రామారావు,డివిజన్ మాజీ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి,నాయకులు మురళీ పంతులు తదితరులు పాల్గోన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చేయాలి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజావాణి,సి.ఏం. ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచకుండ సత్వరమే పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు కదిరవన్ పలని,ముకుందరెడ్డిలతోకల్సి ఆయన పాల్గొని ప్రజలనుంచి నేరుగా ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారంకోసం ప్రజావాణి కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు,ఆ దిశగా జిల్లా అధికారులు వచ్చిన ఆర్జీలను వెంటనే పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 225 ఆర్జీలను దరఖాస్తుదారులనుంచి స్వీకరించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. వెంకటచారి,ఆర్డీవో రామకృష్ణ,జిల్లా అధికారులు జి. ఆశన్న,పవన్‌కుమార్,డా. సురేందర్,ఇలియాజ్ అహ్మద్,ఒడ్డెన్న,ఆర్. రోహిణి,షఫీమియాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ.పి.ఎస్. అధికారి రాహుల్ హెడ్గేను సత్కరించిన ఎం.బి. కృష్ణాయాదవ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్‌లోని ఏ.కె.వై. ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐ.పి.ఎస్. అధికారి రాహుల్ హెడ్గేను తెలంగాణ యాదవ ఆఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షులు,టి.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మన్నెబోయిన కృష్ణా యాదవ్ ప్రత్యేకంగా ఆయనను శాలువాకప్పి ఘనంగా సత్కరించి, దీపావళి,సదర్ ఉత్సవ శుభకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిత్యాన్నదానం ప్రారంభం

- కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కటికరెడ్డి అరవింద్‌రెడ్డి
- 41 రోజుల పాటు అన్నదానం అన్న ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్‌లోని శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో నిత్య అన్నదానం కార్యక్రమం ప్రారంభమయింది. అన్నదాన ప్రారంభ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అరవింద్‌రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమ నిర్వహణతో పాటు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న సతీష్‌కుమార్‌గౌడ్ సేవలు హర్షణీయమన్నారు. ఆధ్యాత్మిక చింతనలో భాగంగా శివ భక్తులకు ఆశ్రయం కల్పించి వారిని ఉచితంగా శ్రీ శైలం యాత్రకు తీసుకు వెళ్లడం సంతోషదాయకమన్నారు. శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్, శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు గురు స్వామి ముద్దగౌని సతీష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో శివ భక్తులు, అయ్యప్ప భక్తులకు 41 రోజుల పాటు అన్నదానం కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక, శారీరక ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు నరేందర్, ప్రవీణ్, సంజయ్, శ్రీనివాస్, నాగరాజుగౌడ్, ప్రదీప్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు విలువైనవని : ఎమ్మెల్యే ముఠా గోపాల్



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :పారిశుద్ధ్య కార్మికుల సేవలు విలువైనవని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు.చిక్కడపల్లి బ్రహ్మ కుమారీస్ శాఖ ఆధ్వర్యంలో శుభ దీవాలి స్వచ్ఛ దీవాలి కార్యక్రమంలో భాగంగా సోమవారం శాఖ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులకు స్వీట్లు, బిస్కెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠాగోపాల్ పారిశుద్ధ్య కార్మికులకు స్వీట్లు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు నిత్యం సమాజానికి అందించే సేవలు వెలకట్టలేనివి అని పేర్కొన్నారు. వారు ప్రజాప్రదాతలని పేర్కొన్నారు. బ్రహ్మ కుమారీస్ వారు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ప్రతి ఒక్కరూ సేవ గుణాన్ని అలవర్చుకోవాలనిజిహెచ్ఎంసి ఏం ఓ హెచ్. ప్రవీణ అన్నారు. చిక్కడపల్లి శాఖ ఇంఛార్జి జయ శ్రీ, , బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు ముఠా నరేష్, బ్రహ్మ కుమారీస్ ప్రతినిధిలు,రష్మిత, విశ్వనాథ్,రాజేష్,జిహెచ్ఎంసి ఏస్ ఏస్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే శిక్షణా కార్యక్రమం





హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్కిల్-17 పరిధిలోని అమీర్‌పేట్ మున్సిపల్ గ్రౌండ్స్‌లో సోమవారం సమగ్ర కుటుంబ సర్వే శిక్షణా కార్యక్రమాన్ని రెండు విడతలుగా నిర్వహించారు. ఈ శిక్షణా, అవగాహనా కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలు తదితరులు పాల్గొన్నారు. వీరికి మాస్టర్ ట్రైనర్స్ భాస్కర్ (ఏఈ) ఆధ్వర్యంలో కైలాష్ (ఏఎంసీ-సర్కిల్ 17), శ్రీనివాస్ (పీవో), శానిటరీ జవాన్ హరిరామ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొని అవగాహన కల్పించారు.

# సెన్సార్లపై అవగాహన ఏర్పరచుకోవాలి

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన డాక్టర్ ఏజీ కృష్ణకాంత్





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో సెన్సార్లు పోషించే కీలక పాత్రపై విద్యార్థులు అవగాహన ఏర్పరచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఏఎంఎస్ సెమీ కండక్టర్స్-లో అనలాగ్ మిక్స్-డ్-సిగ్నల్ పరిశోధన -అభివృద్ధి డైరెక్టర్ డాక్టర్ ఏ.జీ.కృష్ణ కాంత్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'ఇంటిగ్రేటెడ్ సీఎంవోస్, సెన్సార్ ఇంటర్-ఫేస్ సర్క్యూట్లు' అనే అంశంపై సోమవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఖచ్చితమైన సెన్సార్ ఇంటర్-ఫేస్-ల కోసం డిజైన్ ట్రేడ్-ఆఫ్లు, సమర్థవంతమైన సెన్సార్ సర్క్యూట్-లను రూపొందించడానికి లోతైన పరిశోధనలు అవసరమని డాక్టర్ కృష్ణకాంత్ చెప్పారు. పారిశ్రామిక విప్లవం 4.0లో సెన్సార్లు కీలక భూమిక పోషిస్తున్నాయని, కృత్రిమ మేథ, మెషిన్ లెర్నింగ్ రంగం ఈ సెన్సార్ల ద్వారా రూపొందించిన డేటాపై ప్రాథమికంగా ఆధారపడుతుందని ఆయన నొక్కి చెప్పారు.

అనలాగ్ సిగ్నల్స్ ద్వారా ఎదురయ్యే సవాళ్లను పరిష్కరిస్తూ, ఈ సిగ్నల్-లను, వాటి సమగ్రతను కాపాడుకోవడానికి వెంటనే డిజిటల్ ఫార్మాట్-లలోకి మార్చడం అత్యావశ్యకమని కృష్ణకాంత్ స్పష్టీకరించారు. ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ ఏదీ సంపూర్ణంగా ఉండదని, వాటి వైవిధ్యాలపై లోతైన అవగాహన కల్పించారు. వివిధ నెట్-వర్క్ ప్రక్రియ లలో సర్క్యూట్ పటిష్టతను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈఈసీఈ అధ్యాపకుడు డాక్టర్ ఎం.ప్రశాంతరెడ్డి సమన్వ యం చేశారు. తొలుత, అతిథిని విద్యార్థులకు పరిచయం చేసి, ఉపన్యాసానంతరం ప్రశ్నలకు అడగమని విద్యార్థులను ప్రోత్సహించారు.

## కొనికా మినోల్టా ఇండియా, ప్రింట్ ఇమేజింగ్ సొల్యూషన్స్ ద్వారా కంపెనీ కలిసి మోడల్స్ ప్రదర్శన



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: కొనికా మినోల్టా ఇండియా భాగస్వామి అయిన ప్రింట్ ఇమేజింగ్ సొల్యూషన్స్ ద్వారా కంపెనీ మోడల్స్ ను ప్రదర్శించాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్కి ఇన్‌ఛార్జ్ కిరణ్ కుమార్ బిర్లంగి తెలంగాణ మీసేవా స్టేట్ అసోసియేషన్ సమావేశంలో ప్రాతినిధ్యం వహించారు. ఈ సందర్భంగా డిస్ప్లేలో నలుపు-తెలుపు మోడల్‌లు, బిజ్ హబ్ 185ఈఎన్, బిజ్ హబ్ 225ఐ, కలర్ మోడల్ సి226ఐ ఉన్నాయి. మేము మీ సేవా వినియోగదారుల కోసం ఒక ప్రత్యేక పథకాన్ని ప్రకటించాయి. దీంతో విశేష స్పందన వచ్చింది, ఇందుకు సహకరించిన సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శి, సభ్యులకు కంపెనీ కృతజ్ఞతలు తెలిపింది.

## పద్మశాలి సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గ కమిటీ ప్రకటన




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కొండా లక్ష్మణ్ బాపూజీ మార్గదర్శకత్వంలో త్యాగాల తెలంగాణ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర నూతన పద్మశాలి సంఘం ఏర్పడిందని నూతన అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ తెలిపారు. పద్మశాలీల, చేనేత, మరమగ్గాల సంరక్షణకు తమ సంఘం పోరాడుతుందని ప్రకటించారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన నూతన కమిటీని ప్రకటించారు. సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా బూర మల్లేశం, వేముల బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మచ్చ సుధాకర్, వేముల వెంకన్న సలహాదారులుగా గోశిక యాదగిరి, ప్రధాన కార్యదర్శులుగా అప్పం శ్రీనివాస్, పున్న సత్యనారాయణ, కోశాధికారిగా బింగి నవీన్ కుమార్ ,మహిళా చైర్మన్ కొండ పద్మ, యువజన విభాగం చైర్మన్ గంధ మల్ల రాజులతో కూడిన రాష్ట్ర కమిటీని ప్రకటించారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పద్మశాలీల ప్రాథమిక అవసరాలను గుర్తించి పరిష్కరిస్తామన్నారు రాష్ట్ర జనాభాలో తాము ఆరు శాతం ఉన్న అవకాశాలలో వెనకబడే ఉన్నామన్నారు చేనేత వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కమిటీని రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర కమిటీ లో మొత్తం 75 మంది సభ్యులు ఉన్నట్లుగా తెలిపారు. వీరంతా ప్రత్యక్ష ఓటింగ్ పద్ధతిలో ఎన్నిక కాబడినట్లు ఆయన స్పష్టం చేశారు.

## ఆల్వాల్ కొత్త చెరువు వద్ద నిర్వహించే ఛత్ పూజకు అందరూ సహకరించాలి : గురుస్వామి

### అధికారులు, నిర్వాహకుల సమానవ్వంతో ముందస్తు ఏర్పాట్లకు డి. సి. కీ విజ్ఞప్తి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : భారతీయ సనాతన ధర్మం లో భాగంగా ఉత్తర భారతీయులు అనాదిగా ఆచారంగా నిర్వహిస్తున్న ఛత్ పూజా నవంబర్ 7,8 తేదీ లలో ఆల్వాల్ కొత్త చెరువు బతకమ్మ నిమజ్జనం వద్ద నిర్వహించే ఛత్ పూజకు భక్తులు అధికారులు సహకరించాలని అవసరమగు ఏర్పాట్లు బందోబస్తూ గూర్చి ప్రజావాణిలో భాగంగా ఆల్వాల్ సర్కిల్ కార్యాలయం లో ఉప -కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ని కలసి పూజా నిర్వాహకులు గురు స్వామి అవినాష్ రామ స్వామి మనోహర్ పాఠక్ లు విజ్ఞాపన పత్రాన్ని అందించారు. పూజా విధానాన్ని క్లుప్తంగా గురుస్వామి వివరించారు. సనాతన ధర్మంలో భాగంగా ఉత్తర భారతం లో అనాదిగా ఆచరిస్తూ వస్తున్న ఆచారం ఈ ఛత్ పండుగ అని ఇది రెండూ రోజులు నిర్వహించడం జరుగుతుందన్నారు. పూజలో భాగంగా మహిళలు వారి సౌభాగ్యం, కుటుంబ సభ్యుల క్షేమం, సమాజ శ్రేయస్సు కోరుతూ నవంబర్ 7న సాయంత్రం సూర్యభగవానుడు నిష్క్రమణ సమయం లో సరస్సు, గంగమ్మ తల్లి వడిలో సగం వరకు నీటిలో ఉండి పూలు పండ్లు మొదలగు వాటిని ఒక బుట్టలో కానీ, చాటలో కానీ సూర్యునికి నమస్కరించి, గంగమ్మ తల్లికి సమార్పిస్తారు. మరు నాడు సూర్యో దయం వేల యాధావిదిగా క్రతువును నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ పూజకు వచ్చే భక్తుల రద్దిని తట్టుకునే విధంగా అవసరమగు ఏర్పాట్లు, పార్కింగ్ సౌకర్యం, పారిష్యుద్యం, విశ్రాంతి గదు ల ఏర్పాటు, అత్యవసర సమయం లో అవసరమగు వైద్య సహాయం అందించేందుకు ప్రథమ చికిత్స కేంద్రం వంటి ఈరోస్తులకొరకు జి. హెచ్. ఎమ్. సి., స్థానిక అధికారుల మద్దతును కోరడం జరిగింది. ఈ ఛత్ పూజను సమాజానికి శాంతియుతమైన చిరస్మరణీయమైన వేదికగా మార్చాలని లక్ష్యంగా చేసుకోవడం జరిగిందని భక్తితో, క్రమశిక్షణతో సంబరాలను చేసుకోవాలని ఆశిస్తున్నామని అన్నారు. ఈ పూజలో పాసల్గొనేందుకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లను చేసేందుకు సహకరించాలని డి. సి. శ్రీనివాస్ రెడ్డి కీ వినతిపత్రం పత్రం సమర్పించగా ఆయన సానుకూలంగా స్పందించారని మీ ఈ విజ్ఞాపన పత్రాన్ని జెడ్. సి. కీ, పంపించడం జరుగుతుందని వారి ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మల్లికార్జున్, ఆంథోనీ రవికిరణ్, అజిత్ సాయి లు ఉన్నారు.

## కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ..

### అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారు మోగిన కూకట్ పల్లి గ్రామం...



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ అయ్యప్ప స్వామి ఆలయంలో మహా పడిపూజ కార్యక్రమం సాయంత్రం కన్నుల పండుగ జరిగింది. వేదమంత్రోచ్ఛరణల నడుమ యోగేశ్వర తాంత్రి ఆధ్వర్యంలో హరికృష్ణ గురు స్వామి 18 కలిశాల మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం అయ్యప్ప శరణు ఘోష తో మారు మోగింది. ఈ సందర్భంగా పాండు గురూ స్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి పట్ల సమాజంలో రోజురోజుకు భక్తి భావం ఎక్కువ అవుతుందని అందుకు నిదర్శనంగానే యువత ఏడాదికి ఆడాది అయ్యప్ప మాలధారణ ధరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి స్వాములు, రాహుల్ గురు స్వామి, క్రాంతి గద స్వామి, గురు చరణ్ కత్తి స్వామి, రాజు కన్నె స్వామి, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, అయ్యప్ప స్వామి వారి పూజా, భజన కార్యక్రమాన్ని వీక్షించి, అనంతరం అల్పారని స్వీకరించి ఆ అయ్యప్ప స్వామి కృపాకటాక్షకాలకు పాత్రులైనారు.




## Notice for Manufacturing and Sale of 100% Water Soluble Mixture Fertilizers

We are pleased to inform the general public that with reference to the order No.2900(E) dated 24th October 2015 issued by Ministry of Agriculture and Farmer Welfare and amendment thereafter Mankind Agritech Private Limited will commence the manufacturing and Sale of 100% Water Soluble Mixture Fertilizer BLUE SURE in the State of TELANGANA.

### The Product Specifications are given below :

| Composition | BLUE SURE |
|---|---|
| Potash ( K) as Potassium Oxide ($K_2O$) | 25.0% Minimum |
| Nitrogen (N) as Nitrate ($NO_2$) | 5.0% Minimum |
| Copper (Cu) | 10.0% Minimum |
| Sulphur (S) | 7.0% Minimum |

MANKIND AGRITECH PRIVATE LIMITED

Mankind Agritech

# సమస్యలపై ఆరా తీసిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సోమవారం ఉదయం మార్నింగ్ వాక్ లో భాగంగా కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు డివిజన్లోని షిరిడి నగర్ కాలనీలో పర్యటించి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ కాలనీలో సరిపడా విద్యుత్ స్తంభాలు, విద్యుత్ దీపాలు లేకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా కాలనీలో ఇంటర్నల్ పోల్స్ లేనందువల్ల విద్యుత్ తీగలు మరీ కిందకి ఉండడంతో కాలనీవాసులకు ప్రమాదకరంగా మారాయని తెలిపారు. అదేవిధంగా కాలనీలో పూర్తిస్థాయిలో సీసీ రోడ్ల సదుపాయం లేకపోవడంతో, వాహనదారులకు ఇబ్బందికరంగా మారుతుందని, వర్షాకాలంలో రోడ్లన్నీ బురదగా మారి కాలనీవాసులు అవస్థలు పడుతున్నారని కార్పొరేటర్ కి వివరిస్తూ, కాలనీలో ఉన్నటువంటి పార్క్ కూడా అభివృద్ధి చేయాలని కాలనీవాసులు కార్పొరేటర్ కి విజ్ఞప్తి చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ వీలైనంత త్వరగా ఉన్నత అధికారులతో సమీక్షించి పటిష్టమైన ప్రణాళికతో దశలవారీగా షిరిడి నగర్ కాలనీలో ఉన్నటువంటి సమస్యలన్నిటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. పర్యటనలో కాలనీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఉపేందర్ రెడ్డి, నరసింహ, వీరబాబు, రామకృష్ణ, ప్రవీణ్ రెడ్డి, యుగేందర్, చంద్రశేఖర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మీసేవా నిర్వాహకుల కమిషన్ పెంచుతాం : మంత్రి శ్రీధర్ బాబు

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మీ సేవ సంస్థల 14 వా వార్షికోత్సవం ఆర్టీసీ కళ్యాణ మండపం లో ఘనంగా నిర్వహించారు. 33జిల్లాల నుండు మీసేవా నిర్వాహకులు హాజరయ్యారు. ఐటీ మంత్రి దీ.శ్రీధర్ బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మీసేవా నిర్వాహకుల కమీషన్ పెంచుతామని హామీ ఇచ్చారు. దీనిపై అధికారులతో చర్చించి నూతన సంవత్సరంలో శుభ వార్త అందిస్తామన్నారు. మీసేవా నిర్వాహకుల సంక్షేమం కోసం ఓ విధాన పరమైన నిర్ణయం చేస్తామని తెలిపారు. మీసేవా నిర్వాహకుల డిమాండ్ల పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారు. తెలంగాణ మీసేవా ఫౌండేషన్ ఈ కార్యక్రం నిర్వహించింది. రవికిరణ్ , న్నే సతీష్ పాల్గొన్నారు. మీసేవా అధికారులు పాల్గొన్నారు. ఆయేషా సరిత చెలిమెల భాను ప్రసాద్ లకు రూ. 5లక్షల ఆర్థిక సహాయం అందించారు. చెక్ లను మంత్రి శ్రీధర్ బాబు అందించారు.



### ఆల్ ఇండియా షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ (ఎఐఎస్‌సిఆర్‌పిఎస్) సమితి ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షురాలుగా మంద శ్రీ లత

### నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు మాస శేఖర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సమితి ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులుగా మంద శ్రీ లత నియమితులయ్యారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా మాస శేఖర్ ఉత్తర్వులు జారీ చేస్తు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాస శేఖర్ మాట్లాడుతూ దళిత వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. దళిత వర్గాల అభ్యున్నతి వారి హక్కుల సాధన కోసం మహిళలు ముందుకు రావాలన్నారు. నూతనంగా నియమితులైన మంద శ్రీ లత మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షురాలుగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు ఎల్బీనగర్ నియోజకవర్గంలో షెడ్యూల్ క్యాస్ట్ హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని, దళితులలో మరింత చైతన్యం కలిగించి వారి హక్కుల సాధనలో భాగస్వామిని అవుతానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన మాస శేఖర్ తదితర ప్రజా సంఘాల నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రటరీ సందీప్ భూషణ్, దామోదర్ మాస, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నవీన్, వెంకటేష్, సంతోష్, ఉమాకాంత్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

### సీతాఫల్‌మండిలో ఆగిపోయిన ప్రభుత్వ పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాల భవనానికి

# ప్రభుత్వం నిధులు వెంటనే విడుదల చేయాలి

### -లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు పవన్ కుమార్ గౌడ్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫలమండిలో నిర్మించిలని తలపెట్టిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి కేటాయించిన 30 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కమిటీ సభ్యులు నిలిచిపోయిన భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ దాదాపు 1500 మంది విద్యార్థులు కలిగిన ఈ పురాతన భవనాలను తొలగించి ఒకే భవనంలో ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల నిర్మించాలని సంకల్పించిన అప్పటి డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి చేసిన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం 29.75 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ 26-07-2022న ఉత్తర్వులు జారీచేసింది. అందులో భాగంగా గత సెప్టెంబర్23న అప్పటి విద్యా శాఖ మంత్రివర్యులు సబిత ఇంద్రారెడ్డి, చేతుల మీదిగా శంకుస్థాపన కార్యక్రమం కూడా జరిగింది. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత కూడా అప్పటి జి.ఓ. కు అనుగుణంగా 13-03-2024న బిఆర్‌ఓ కూడా విడుదల చేస్తూ పాఠశాలకు జూనియర్ కళాశాలకు డిగ్రీ కేటాయించి ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. అయితే నిధుల లేని కారణంతో ప్రభుత్వం నిధులను విడుదల చేయకపోవడం తో ప్రారంభించిన పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యాశాఖను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే నిధులను విడుదల చేయాలని పవన్ కుమార్ గౌడ్ కోరారు. ఈ విషయంలో అవసరం అయితే ముఖ్యమంత్రిని కూడా కలిసి లష్కర్ జిల్లా సాధన సమితి తరపున విజ్ఞప్తి చేస్తామని పవన్ కుమార్ గౌడ్ కోరారు. ఈ విషయంలో అవసరం అయితే ముఖ్యమంత్రిని కూడా కలిసి లష్కర్ జిల్లా సాధన సమితి తరుపున విజ్ఞప్తి చేస్తామని పవన్ కుమార్ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా తాము చేపట్టబోయే కార్యక్రమంలో బలరాజ్ యాదవ్, జగదీష్ గౌడ్, సునీల్ ముదిరాజ్, శైలేందర్, కృష్ణ ముదిరాజ్, అజీజ్, రవీందర్ సాగర్‌లు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి పేదలకు వరం

### పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంలాంటిదని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ కాలనీకి చెందిన రూబీనా బేగం గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది ఐయితే వైద్య చికిత్స నిమిత్తం కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకుంది. ఈ క్రమంలో ఆమెకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 60,000/- అరవై వేల చెక్కును సోమవారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఆపదలో ఉన్న ఎన్నో కుటుంబాలను సీఎం సహాయ నిధి ఆపద్భందువునిగా అదుకుంటుందని ఆయన తెలిపారు. మానవతా దృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు. బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మారబోయిన రాజు యాదవ్,చింత కింది రవీందర్ గౌడ్, ప్రసాద్, కాశినాథ్ యాదవ్ ,మల్లేష్ యాదవ్, మల్లేష్ గౌడ్, రాజు యాదవ్, శశాంక్, పవన్, శ్రావణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సదరన్ సమ్మేళనం

### యాదవుల సంస్కృతి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : యాదవులు సాంస్కృతిక ప్రతీకగా సదర్ ఉత్సవాలను జరుపుకుంటారు. యాదవులు ప్రతి యేటా దీపావళి సందర్భంగా సదర్ సమ్మేళనం జరుపడం అనవాయితీ. హైదరాబాద్ లో జరిగే ప్రధాన ఉత్సవాల్లో ఈ ఉత్సవం ఒకటి. నగరంలోని యదవులు మాత్రమే సదర్ ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. ఫతే నగర్ లో సదర్ సమ్మేళనం ఉత్సవాలు రఘు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. సదర్ అంటే ప్రధానమైనది అని అర్థం. యాదవ సామాజికవర్గం ఒక ప్రధాన ఉత్సవంగా ఈ సదర్ సమ్మేళనం నిర్వహించుకుంటారు. తెలంగాణ ప్రభుత్వం సదర్ పడుగను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ జి.ఓ విడుదల చేయడంతో యాదవ సోదరులు కొత్త ఉత్సాహంతో ఈ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. దీపావళి రెండో రోజు నిర్వహించే ఈ వేడుకలను వీక్షించేందుకు జనాలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్ర్యమంలో దున్నపోతుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్ర్యమంలో ఆర్.కె రాజు పటేల్, కె.రాము ముదిరాజ్, మల్లేష్ యాదవ్, సతీష్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

### టీటీడీ చైర్మన్‌ను సన్మానించిన జూబ్లీహిల్స్ బీజేపీ నేతలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్‌గా ఇటీవల కొత్తగా నియమితులైన బీఆర్ నాయుడును జూబ్లీహిల్స్ బీజేపీ నాయకులు కలిసి సన్మానించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ బీజేపీ సీనియర్ నాయకులు బరిగెల జ్ఞానేశ్వర్, పులిరామ్, డీసీపీ సత్యనారాయణ, కొండ శ్రీనివాస్ తదితరులు బీఆర్ నాయుడును కలిసి అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

# సమస్యలు ఉంటే చెప్పండి...పరిష్కరిస్తా : కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ఏ బస్తీలోనైనా, ఏ కాలనీలో స్థానికంగా ఏ సమస్యలు ఉన్నా తనకు చెబితే..,వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన, డివిజన్ పరిధిలోని ఉప్పర్ గూడ సంజయ్ గాంధీ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన పవర్ బోర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చేతులు మీదుగా పవర్ బోరు ద్వారా నీటిని విడుదల చేయడం తో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. వారినుద్దేశించి కార్పొరేటర్ మాట్లాడుతూ..నిరంతరం డివిజన్ లో పర్యటిస్తూ ప్రజలకు అందుబా టులో ఉంటున్నానని తెలిపారు. ప్రజలు తన దృష్టికి తీసుకుని వస్తున్న స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళి, వాటిని పరిష్కరిస్తు న్నట్లు ఆయన చెప్పారు. ముఖ్యంగా కనీస అవసరాలైన తాగు, వాడుక నీరు, విద్యుత్, పారిశుధ్యం, రోడ్లు,డ్రైనేజీ తదితర సదుపా యాల కల్పనకు తాను ప్రధమ ప్రాధాన్యత ఇస్తానని ఆయన వివరించారు. ఇటీవల తాను ఈ కాలనీలో పర్యటించిన సమయంలో స్థానికులు వాడుక నీటి సమస్యను పరిష్కరిం చాలని కోరారన్నారు. కాలనీ వాసుల వినతికి వెంటనే స్పందించి పవర్ బోర్ వేయించి, సాధ్యమైనంత త్వరగా మీ కాలనీలో నీటి సమస్యను పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని నేడు తాను నెరవేర్చానని చెప్పారు. కాలనీ వాసులు అందరూ ఇన్నాళ్లకు తమ కాలనీలో నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమైందని కృతజ్ఞతలు తెలపడం తనకు మరింత సంతోషాన్ని పెంచిందని కార్పొరేటర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఉమేష్ సింగ్, నాయకులు అబ్దుల్ మాజీద్, డివిజన్ యూత్ అధ్యక్షుడు మధు గౌడ్, కిషోర్,అరుణ్, బాలయ్య, చంద్రయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

# మూసి బాధితులను రోడ్డున పడేస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదు

## - ఆప్ అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో నేతలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: మూసి నది ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో మూసి బాధితులను రోడ్డున పడేస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని అఖిల పక్ష పార్టీల నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మూసి నది బాధితుల సమస్యల శాశ్వత పరిష్కారానికి ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ హైదరాబాద్, సోమాజిగూడ, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో సోమవారం అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అధ్యక్షత వహించగా దాసోజు శ్రవణ్, రాగిడి లక్ష్మ రెడ్డి (బిఆర్ఎస్), కె. గోవర్ధన్ (సిపిఐ, ఎంఎల్, న్యూ డెమోక్రసీ), కావ్య (జనసేన), కృష్ణ యాదవ్ (ఫార్వర్డ్ బ్లాక్), సయ్యిద్ మతీన్ అహ్మద్ (టిడిపి), సంజయ (మూసి జాన్ అందోళన్), ఆఫస సలాం (మూసి విక్టిమ్ రైట్స్), సిల్వేరి శ్రీశైలం, వర్గీస్ (సంఘసేవకులు) లతోపాటు పర్యావరణ శాస్త్రవేత్తలు, మేధావులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరుతో అందరికి దడ పుట్టించి, మూసి సుందరీకరణ పేరుతొ చడీ చప్పుడు లేకుండా పరీవాహక ప్రాంతం లో దశాబ్దాలుగా నివసిస్తున్న 300 పేదల ఇళ్లను కూల్చి, వెలది ఇళ్లకు ఎరుపు రంగుగుర్తులు వేసి మూసి బాధిత కుటుంబాలకు తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందని మండిపడ్డారు. మూసి నది ప్రక్షాళన, సుదరీకరణకు ఎవరు వ్యతరేకం కాదని, ఈ ప్రాజెక్టు చేపట్టేముందు అన్ని రాజకీయ పార్టీలతో, అఖిలపక్ష కమిటీ ఏర్పాటు, పర్యావరణ శాస్త్రవేత్తలు, మేధావుల సలహాలు, సూచనలతోపాటు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) ప్రకటన, అనుమతులు, పునరావాస విధానం రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయాలన్నారు. మూసి బాధిత కుటుంబాల్లో ఎక్కువగా కూలి పనులు




చేసేవాళ్లు, మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి వర్గాలకు చెందిన వాళ్ళు ఉన్నారని వారిని రోడ్డున పడేస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదన్నారు. మూసి నివాసతులని తొలగించే అన్ని ప్రయత్నాలను వెంటనే ఆపాలని, డీపీఆర్ నీ తక్షణమే ప్రకటించాలని, బాధితులకు పునరావాసం కల్పించాకే మూసీ నది పునరుద్ధరణ చేపట్టాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేసారు. దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ మూసీ ప్రాజెక్టు పేరుతో పేదల ఇండ్లు కూల్చుతామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పేదల ఇళ్లపై బుల్ డోజర్ల ఉపయోగాన్ని రాహుల్ గాంధీ వ్యతరేకిస్తే, తెలంగాణ లోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల ఇళ్లను లక్యంగా చేసుకొని బుల్ డోజర్ల లతో కూల్చడం దారుణమన్నారు. మూసీ పరివాహాక ప్రాంతంలో ఉంటున్న పేదల ఇండ్లను కూల్చివేస్తామంటే, వారు ఎక్కడికి పోవాలని, రాష్ట్ర ప్రభుత్వమే వారికీ శాశ్వత పునరావాసం కల్పించి పనులు చేపట్టాలని, మూసీ బాధితులకు తమ పార్టీ అండగా ఉంటుందని, వారి తరపున పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, డా. అన్సారీ, ఎంఏ. మజీద్, మహిళా విభాగం అధ్యక్షులు హేమ జిల్లోజు, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ యమునా గౌడ్, అధికార ప్రతినిధులు జావీద్ షరీఫ్, ఖలీమ్ బాబాపాల్గొన్నారు.

# నేత్రపర్వంగా కోటి దీపోత్సవం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఆధ్యాత్మిక కార్యక్రమం కోటి దీపోత్సవం నేత్రపర్వంగా కొనసాగుతోందని, శివకేశవులని ఒకే వేదికపై కోటీదీపాల మధ్య దర్శించుకునే యోగమే కోటి దీపోత్సవం అని, దీపపు కాంతులు, వేద పండితులు, స్వామీజీల ప్రవచనామృతాలు, ప్రత్యేక అర్చనలు, దేవదేవుల కల్యాణాలు రోజుకో ప్రత్యేక కార్యక్రమంతో వీక్షకులను భక్తి పారవశ్యంలో ముంచెత్తే ఈ దీపయజ్ఞంలో తాను పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కార్తీక మాసం సందర్భంగా గాజులరామారం లో నిర్వహించిన కోటి దీపోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై, ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో చిత్తారమ్మ టెంపుల్ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, ఇంద్రసేనా రెడ్డి, అంజి రెడ్డి, బాలరాజు, కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి తదితర నాయకులు, ఆహ్వాన పండితులు పాల్గొన్నారు.

# కనుల పండువగా గంధం మహొత్సవం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రతి ఏటా భక్తిశ్రద్ధలతో నిర్వహించే గంధ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా దర్గా కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని హెచ్ఎంటి మెయిన్ రోడ్డు దర్గాలో సయ్యద్ ఖాజా భాయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ గంధం మహొత్సవం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. అనంతరం దర్గాను దర్శించుకుని ప్రత్యేక పార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో మతాలకు అతీతంగా జరుపుకొనే పండుగ గంధం మహొత్సవంఅని అన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇబ్రహీం, సయ్యద్ కాజా బాయ్, మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ ఖాజా మియా, షాకీర్, మహమ్మద్ షరీఫ్, లక్ష్మీనారాయణ, సయ్యద్ ఇమ్రాన్, మహమ్మద్ అలీ, నవాజ్ ముంతాజ్ గౌస్, ఇబ్రహీం పాల్గొన్నారు.

# డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : కార్పొరేటర్ శ్రీనివాస్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు లో తలెత్తిన డ్రైనేజి సమస్యను సివరేజ్ బోర్డ్ అధికారులతో, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ నిజాంపేట్ రోడ్డు లో డ్రైనేజీ సమస్య ఉందని తెలిసినా వెంటనే వెళ్ళి పరిశీలించడం జరిగిందని తెలిపారు. డ్రైనేజి సమస్యను పరిష్కరించడానికి బకెట్ క్లినింగ్ చేపట్టాలని అధికారులకు సూచించారు. మ్యాన్ హోల్ నుండి ప్రతి మ్యాన్ హోల్ వరకు బకెట్ క్లినింగ్ ద్వారా మ్యాన్ హోల్ లో పేరుకుపోయిన పూడికను తీయాలని అన్నారు. అదేవిధంగా డ్రైనేజి నీరు ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని ప్రతి మ్యాన్ హోల్ వద్ద పూడిక తీత తీయాలని అన్నారు. మ్యాన్ హోల్ లో పేరుకుపోయిన చెత్త చెదారంను తీసి వేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని సివరేజ్ బోర్డు అధికారులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఆదేశించారు. ఎక్కడ డ్రైనేజి సమస్యాత్మక ప్రాంతంగా నిత్యం పొంగే ప్రదేశాలలో, కాలనీలలో ప్రథమ ప్రాధాన్యతగా పాత లైన్లు మార్చి కొత్త లైన్లను కలపాలని బకెట్ క్లినింగ్ పెట్టి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఎక్కడ సమస్య ఉంటే అక్కడే పరిష్కారం చేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని సివరేజ్ బోర్డు అధికారులకు తెలియచేయడం జరిగినది అని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పేర్కొన్నారు. అదేవిధంగా ఇంకా ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా నా దృష్టికి గాని కార్పొరేటర్ కార్యాలయం దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తానని డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు డ్రైనేజీ సూపర్వైజర్ ఓం ప్రకాష్ , వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్ నాయకులు నిరంజన్ గౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : లింగోజిగూడా డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీ నందు ఉన్న శ్రీశ్రీశ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి వారి దేవాలయం నందు నూతనంగా నిర్మించిన యంత్ర ప్రతిష్ట,ధ్వజ ప్రతిష్ట కార్యక్రమం మరియు శ్రీశ్రీశ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి వారి దేవాలయ ప్రధమ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి .ఇట్టి కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ శంకర్,ప్రకాష్, యాదిరెడ్డి,వెంకట్ రెడ్డి, బీరప్ప, సత్తయ్య, రాములు, భిక్షపతి, జంగయ్య,ఐలయ్య,మల్లేష్,రమేష్,ఏకానందం మరియు సీనియర్ భారస నాయకులు జగన్నాథ్ రెడ్డి, దేవాలయం కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మలక్‌పేట్ మాజీ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ అజాం అలీ జన్మదిన వేడుకలు



మలక్పేట్, మేజర్ న్యూస్ : తెలంగాణ మాజీ హోమ్ మినిస్టర్ మహమూద్ అలీ కుమారుడు మలక్పేట్ టిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంచార్జ్ అజాం అలీ జన్మదిన వేడుకలను సోమవారం అజంపురం లో టిఆర్ఎస్ నాయకులు అట్ట హసంగా నిర్వహించారు. ఆది వారం అర్ధరాత్రి 12 గంటల 1 నిమిషం దాటంగానే ఆజం పురలోని టిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన సంబరాలకు అజాం అలీ గారు హాజరై కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నేతలు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి, తమ అభిమాన నేత ఆజం అలీ గారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రేటర్ హైదరాబాద్ హడక్ కమిటీ మెంబర్ ,మాజీ టిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ సుధాకర్, హైదరాబాద్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ భూమేష్, సైదాబాద్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రెసిడెంట్ ధర్మరాజు, ఓల్డ్ మలక్పేట్ నర్సింగ్, లీడర్లు కార్యకర్తలు అజాం అలీగారి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను సిద్ధం చేయండి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃజిల్లాలోగల రెండు పడకల గదుల ఇండ్లతోపాటు కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ దరఖాస్తులను రెవెన్యూ అంశాల పరిష్కారానికి వేగవంతంగా తగిన చర్యలు చేపట్టాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో హైదరాబాద్,సికింద్రాబాద్ డివిజన్ల వారిగా రెవెన్యూ అంశాలపై ఆర్డీవోలు,తహసిల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు పడకల ఇండ్లు,కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్‌కు ఏక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని,సికింద్రాబాద్ పరిధిలోని జామ్‌నగర్,తార్నాకలలో అర్హులైన పేదలకు ఇండ్లు అందించే దిశగా రెండు పడకల ఇండ్ల పట్టాలను సిద్ధంచేసి అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లాలో ప్రజలు కార్యాలయాలచుట్టూ తిరగకుండా చేసుకున్న దరఖాస్తులమేరకు పరిశీలించి నివాస,మరణ ధృవీకరణ పత్రాలు సత్వరమే అందించాలని ఆయన సూచించారు. అధికారులు,సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండరాదని,అట్టి వారిపై తగిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మకుందరెడ్డి, డి.ఆర్.ఓ. వెంకటాచారి,ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరామ్‌తోపాటు తహసిల్దార్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సదర్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం హర్షణీయం

### సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు : కాంగ్రెస్ నేత పోతుల వినోద్ యాదవ్



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: సదర్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించ దం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ అన్నారు. పీసీసీ అధ్యక్షుడుగా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాటిచ్చిన రేవంత్ రెడ్డి, నేడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చి సీఎంగా ఆయన తన హామీని నెరవేర్చుకు న్నారని తెలిపారు. ఇచ్చిన మాట నిలుపు కున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ కు ఆయన ధన్యవా దాలు తెలిపారు. 78 సంవత్సరాలుగా సదర్ ఉత్సవాలను యాదవులు ఘనంగా జరుపు కుంటున్నా, ఇప్పటి వరకూ సదర్ ఉత్సవా లను అధికారికంగా నిర్వహించకపోవడం శోచనీయమన్నారు. రేవంత్ రెడ్డి నాయక త్వంలో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సదర్ ఉత్సవాలను ఇక నుంచి అధికారిక పండుగగా నిర్వహిం చాలని నిర్ణయం తీసుకోవడం సంతోషకరమ న్నారు.ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల పాలన లోనే 6 గ్యారెంటీ లను అమలు చేస్తూ, మిగిలిన హామీలను కూడా దశల వారీగా నెరవేరుస్తుండటంతో సీఎం రేవంత్ రెడ్డిపైన, కాంగ్రెస్ ప్రభుత్వంపైన అన్ని వర్గాల ప్రజలలో విశ్వాసం పెరుగుతుంద న్నారు. సదర్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడంతో కాంగ్రెస్ పార్టీ పట్ల, ప్రజాప్రభుత్వం పట్ల యాదవుల్లో అచంచెల నమ్మకం పెరిగిం దన్నారు.యాదవుల ఆత్మ గౌరవాన్ని మరింత పెంచిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కు తుందని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో యాదవులు కాంగ్రెస్ కు రుణపడి ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇందుకు సహకరించిన పెద్దలు, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్ కుమార్ యాదవ్ లకు, వినోద్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక, శారీరక ప్రశాంతత

### బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆధ్యాత్మిక చింతనతో మానసిక, శారీరక ప్రశాంతత చేకూరుతుందని అందుకోసం ప్రతి ఒక్కరు భగవంతుని సేవకు కొంత సమయం కెటాయించాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలిపారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిదిలోని పద్మావతి కాలనీలో గల శ్రీశ్రీశ్రీ పద్మావతీ గోదా సమేత వేంకటేశ్వర స్వామి, విశాలాక్ష్మి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి వారల ఆలయ 12వ వార్షిక మహోత్సవ కార్యక్రమంలో కార్పోరేటర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటి సభ్యులు జిఎస్ఎన్ మూర్తి, కాలనీ అధ్యక్షులు రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి కిషన్, రామయ్య, కరిణ్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

### డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్





నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల పై ప్రత్యేక దృష్టి పెట్టామని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కోర్పిరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన శ్రీ సాయి లక్ష్మి లే అవుట్ ప్రజలు, ఆల్విన్ ఎక్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, వీర్ భగత్ సేవక్ అసోసియేషన్ సభ్యులు డిప్యూటీ మేయర్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అనంతరం మార్వాది సంఘ సభ్యులు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మోస్ట్ డిజైర్డ్ బ్రాండ్‌లలో డెల్ ల్యాప్‌టాప్‌లు




మాదాపూర్,మేజర్ న్యూస్ : టిఆర్ఏ 2024 వార్షిక జాబితాలో 5 వ మోస్ట్ డిజైర్డ్ బ్రాండ్‌గా డెల్ ల్యాప్‌టాప్‌లు ఎంపికయ్యాయి.మోస్ట్ డిజైర్డ్ బ్రాండ్ టైటిల్‌ను వరుసగా నాల్గవ సంవత్సరంగా నమోదు చేసుకుంది.2024 యొక్క టాప్ 5 మోస్ట్ డిజైర్డ్ బ్రాండ్‌లలో, డెల్ ల్యాప్‌టాప్‌లు 1000 బ్రాండ్‌ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాయి, ఆ తర్వాత ఆపిల్ ఐఫోన్ మూడు ర్యాంకులు ఎగబాకి 2 స్థానాన్ని పొందింది. టైటాన్ వాచెస్ చ3 ర్యాంక్ పొందింది, అయితే సోనీ టెలివిజన్స్ దాని మునుపటి ర్యాంక్ 11 నుండి 4కి చేరుకుంది. %హా×జ దీఖీూ×% కేటగిరీలో దాని పెరుగుదలను కొనసాగించింది, ఎనిమిది స్థానాలు ఎగబాకి చ5కి చేరుకుంది. సంవత్సరం ర్యాంకింగ్‌లో ఆటోమొబైల్ బ్రాండ్‌లు హోండా మోటార్‌సైకిల్స్ ముప్పై రెండు ర్యాంక్‌లు ఎగబాకాయి.మారుతి సుజుకీ గణనీయమైన పురోగతిని సాధించింది, ఒక్కొక్కటి ఇరవై ఆరు ర్యాంక్‌లను అధిరోహించి టాప్ 10లోకి ప్రవేశించింది, విశ్వసనీయమైన, స్థిరపడిన ఆటో తయారీదారుల కోసం బలమైన వినియోగదారుల ఆకర్షణను ప్రదర్శించింది. నివేదికలో అత్యధిక సంఖ్యలో బ్రాండ్‌లను కలిగి ఉన్న అత్యధిక వినియోగదారు ఆసక్తిని చూపుతున్న వర్గాలు ఎయిర్ కండీషనర్లు (19), మొబైల్ ఫోన్‌లు (18), టెలివిజన్‌లు (17), %ాఖుం% - బ్రాండ్ (15), ఫోర్-వీలర్ తయారీదారు (13), మోటార్‌సైకిల్ బ్రాండ్-లైట్ (13) మరియు స్కిన్‌కేర్ (13). ఈ ఏడు కేటగిరీలు మొత్తం 108 బ్రాండ్‌లను కలిగి ఉన్నాయి.

## శ్రీరామ్ నగర్ సి బ్లాక్‌లో హాస్టళ్లు నిషేదించాలని కాలనీ వాసులు ర్యాలీ




శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కొండాపూర్ డివిజన్ శ్రీరాం నగర్ "సి" బ్లాక్ కాలనీలో హాస్టల్స్,ఓయో ఏర్పాటును నిరసిస్తూ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు దిండి లక్ష్మయ్య మాట్లాడుతూ కమర్షియల్ హాస్టల్స్ ఏర్పాటు వల్ల కాలనీలో నివాసం ఉండే సాధారణ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. తాగడానికి నీరు సరిపోవడం లేదని, డ్రైనేజి సమస్య ఏర్పడుతుందని అన్నారు. హాస్టల్స్ లో ఉండే వారు రాత్రుల్లో తాగి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, గొడవలు, దొంగ తనాలు జరుగుతున్నాయని, మత్తు పదార్థాలకు అలవాటు పాడి కాలనీలో ఇబ్బందులు సృష్టిస్తున్నారని అన్నారు. ట్రాఫిక్ సమస్యతో పాటు పార్కింగ్ సౌక ర్యాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. హాస్టల్స్ ఏర్పాటుకు కాలనీ వాసులు తమ ఇండ్లను హాస్టల్స్ కు ఇవ్వొద్దని కాలనీ వాసులకు విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి సి బ్లాక్ అసోసియేషన్ సభ్యులు కూడా పూర్తి మద్దతునిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు ఈశ్వర్ గౌడ్,జనరల్ సెక్రటరీ రాజేందర్ గుప్త, ట్రెజరర్ భూపాల్ రెడ్డి, శ్రీరామ్ నగర్ ,"ఏ" బ్లాక్ అధ్యక్షులు శివ, నర్సింహా చారి,జైపాల్ రెడ్డి, సంజీవ రెడ్డి,జియాఉద్దీన్,నబి,వంశీ,గోపాల కృష్ణ,రాము,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదులో శేరిలింగంపల్లిని అగ్రస్థానంలో నిలపాలి

### సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్ట వెంకటేష్ గౌడ్



మియాపూర్,మేజర్ న్యూస్ : తెలంగాణలో శేరిలింగంపల్లి నియోజక వర్గాన్ని టీడీపీ సభ్యత్వనమోదులో అగ్రస్థానంలో నిలపాలని చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్ట వెంకటేష్ గౌడ్ అన్నారు.సోమవారం శేరిలింగంపల్లి నియోజవర్గంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్ట వెంకటేష్ గౌడ్ పాల్గొని కార్యకర్తలతో టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రూ.100 చెల్లించినవారికి గతంలో ఉన్న రూ.2 లక్షల బీమాను రూ.5 లక్షలకు పెంచారు. సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి చనిపోయిన రోజే అంత్యక్రియలకు రూ.10,000లు ఇవ్వనున్నారు. కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందించనుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నమ్ముకొని పనిచేస్తున్నటువంటి కార్యకర్తలకు విద్యా దానం, రక్తదానం, బసవతారకం హాస్పిటల్ ద్వారా అనేకమైన సేవా కార్యక్రమాలు అందిస్తూ కార్యకర్తలకు అండగా ఉంటున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. అంతేకాదు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ప్రపంచ పటంలో పెట్టింది అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడని అన్నారు. శేరిలింగంపల్లిలో ప్రతి గడప తట్టి సభ్యత నమోదు కార్యక్రమం చేయించి తెలంగాణలోనే శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని సభ్యత్వ నమోదులో అగ్రస్థానంలో నిలపాలని కట్ట వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెపు రాఘవులు, కే తమోదనరావు, నియోజకవర్గ నాయకులు సుభాషిని,బిఎస్ఎన్ కిషోర్ కుమార్ యాదవ్, స్వప్న చౌదరి, ఏరువా సాంబశివ గౌడ్ వెంకటసుబ్బయ్య, శ్రీహరి యాదవ్,రవి శంకర్,అట్లూరి చిట్టిబాబు, నరేందర్ ముదిరాజ్, రంగారెడ్డి, రామారావు, శ్రీనివాస్ రెడ్డి, గౌతమ్, పోలిని సుబ్బారావు,శ్రవణ్, శేఖర్ గౌడ్, పి.శేఖర్, దయానంద్ గౌడ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..కాలనీలో ప్రతి సమస్యను పరిష్కరిస్తానని స్థానిక డివిజన్ కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి పేర్కొన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని శ్రీయుగ ఎన్‌క్లేవ్,సాకేత్ కాలనీ,సిఎస్ కాలనీలో అయన అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు కాలనీల వాసులు తమ కాలనీలో సీసీ రోడ్లు,పార్కుల సుందరీకరణ,త్రాగునీరు సమస్యలను పరిష్కరించాలని కోరగా వెంటనే పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఎఈ సురజ్,వర్క్ ఇన్స్ పెక్టర్ సురేష్, పలు కాలనీల నాయకులు పాల్గోన్నారు.

# చంపపేట్ డివిజన్‌లో వీధి కుక్కల విశ్వరూపం

▶▶ పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు ▶▶ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి





కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ పరిధిలో వీధి కుక్కలు వీరంగం సృష్టిస్తున్నాయని, మాధవ్ నగర్, దుర్గా నగర్, ఎస్.వి కాలనీ, శుభోదయం కాలనీ ప్రాంతాలలో వీధి కుక్కల దాడిలో వినేష్, శివ, తన్విక్ పసిపిల్లలపై విచక్షణ రహితంగా వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచిన విషయం విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని స్పందించిన కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి. సర్కిల్ అధికారులకు ఫోన్ చేసి వీధి కుక్కలను వెంటనే తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో సిబ్బంది హుటాహుటిన ఆయా కాలనీలకు చేరి వీధి కుక్కలను పట్టుకొని సంరక్షణ కేంద్రాలకు తరలించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని సిబ్బందిని ఆయన హెచ్చరించారు. వారి కుటుంబ సభ్యులకు వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు. కుక్కల బెడద తప్పించినందుకు స్థానిక కాలనీవాసులు సంక్షేమ సంఘ ప్రతినిధులు మధుసూదన్ రెడ్డి గారిని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దుర్గా నగర్ కాలనీ అధ్యక్షులు యాదగిరి రెడ్డి, సెక్రెటరీ జగన్నాథ్ రెడ్డి, వెంకటేష్, సందీప్, కృష్ణ, ప్రదీప్, వెంకట్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం ఖచ్చితత్వంతో సమగ్ర సర్వేను చేపట్టాలి

## డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్





హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):వంద శాతం ఖచ్చితత్వంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సమర్థవంతంగా చేపట్టాలని అంబర్ పేట్ డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ సూచించారు. అంబర్ పేట్ సర్కిల్ లో ఈ నెల 6వ తేదీ నుండి చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సోమవారం సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లకు అంబర్ పేట లోని మహా రాణి ప్రతాప్ ఫంక్షన్ హాల్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ మాట్లాడుతూ... నవంబర్ 6 నుండి ప్రారంభమయ్యే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే) సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నమోదు చేయాలని సూచించారు. అంబర్ పేట్ పరిధిలో 90 వేల ఇండ్ల సర్వేను పకడ్బందీగా చేపట్టేందుకు ఎన్యుమరేటర్లను, సూపర్ వైజర్లను నియమించామని తెలిపారు. ప్రతి ఎన్యుమరేటర్ 150 ఇండ్లు సర్వే చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఏదేని సందేహాలు ఉన్నట్లైతే ఎప్పటికప్పుడు సంబంధిత సూపర్ వైజర్లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఎన్యుమరేటర్లు మార్గదర్శకాల మేరకు సర్వే నిర్వహించాలని తెలిపారు. సర్వే చేసిన ప్రతి ఇంటికి స్టిక్కర్ ను అతికించాలని సూచించారు. సూపర్ వైజర్లు ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షించడంతో పాటు సర్వే ప్రక్రియలో అవసరమైన సహాయం అందించాలన్నారు.

ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు శంకర్ రెడ్డి, రామ్మోహన్, రజిత లు హౌస్ హోల్డ్స్ షెడ్యూల్ సర్వే ఫారం, హౌస్ లిస్టింగ్ ఫారం, ఎన్యుమరేటర్ మార్గదర్శకాలు, స్టిక్కర్ తదితరాల గురించి వివరించారు. సర్వే నిర్వహణ, ఫారం నింపే విధానం ఇతర ముఖ్య వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సర్వే సమయంలో ఎదురయ్యే పలు సమస్యలు, వాటిని అదిగమించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అనంతరం సర్వే విషయమై పలువురు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి సుమారు 500 మందికి పైగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు శంకర్, రామ్మోహన్, రజిత, ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, అంబర్ పేట్ సర్కిల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫైర్ స్టేషన్ సూచిక బోర్డు మునిగింది..!



హయత్ నగర్, మేజర్ న్యూస్ః తెలంగాణ రాష్ట్ర విపత్తుల ప్రతి స్పందన మరియు అగ్నిమాపక శాఖ అడ్రస్ సూచిక బోర్డు మునిగిపోయింది. హయత్ నగర్ లోని హైవే రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఆ శాఖ బోర్డు విస్తరణలో భాగంగా వేసిన రోడ్డులోకి మునిగిపోయింది. ఈ రోడ్డు వేసి నెలలు గడుస్తున్నా అగ్నిమాపక శాఖ అధికారులు మాత్రం నిద్రలేవనట్లుగా వ్యవహరిస్తూ సూచిక బోర్డును అలాగే వదిలేశారు. అసలే.., ఇటీవల పలు చోట్ల జరిగిన అగ్ని ప్రమాదాల నివారణకు ఆలస్యంగా వెళ్లి సహాయక చర్యలు నామమాత్రంగా చేసినట్లు ఆ శాఖపై ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పుడు అగ్నిమాపక కేంద్రానికి వెళ్లే దారిని సూచిస్తూ ఉన్న బోర్డు పూర్తిగా నేలలో మునిగిపోయి దర్శనమిస్తుండగా, అలాగే వదిలేయడంతో ఆ శాఖ వారి పనితీరు ఎలా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని నూతన బోర్డును ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## విభిన్న ఆహార రుచులను అందించేందుకు హైదరాబాద్ కేరాఫ్‌గా నిలుస్తుంది : మంత్రి సీతక్క





నిజాంపేట్ మేజర్ న్యూస్ :విభిన్న ఆహార రుచులను అందించేందుకు హైదరాబాద్ కేరాఫ్‌గా నిలుస్తుందని, భోజన ప్రియులుకు నోరూరించే వంటకాల రుచులను అందించేందుకు స్పైసి టేబుల్ అనే రెస్టారెంట్ ప్రారంభమైందని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం నిజాంపేట్ లోని తోట శ్రీనివాసరావు, సుస్మిత దంపతులు నూతనంగా ప్రారంభిస్తున్న స్పైసి టేబుల్ అనే రెస్టారెంట్ ను పంచాయతీ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ యువత స్వయంకృషితో ఎదగాలనీ సూచించారు. జీవితంలో ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే ప్రతి ఒక్కరు ఎదో ఒక పని చేయాలన్నారు. ఉద్యోగం రాలేదని, ఏ పని చేయలేనంటూ ఖాళీగా కూర్చోకుండా స్వయం శక్తితో ఎదగాలన్నారు. తాను ఉపాధి పొందడమే కాకుండా మరి కొందరికి ఉపాధి చూపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

# నవ్విపోదురుగాక..!



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ పరిధిలోని సూర్య నగర్ కాలనీ నుండి విజయవాడ హైవే వైపు వెళ్లే ప్రధాన రహదారిలో గుంతలు ఏర్పడ్డాయని ఇటీవల సూర్య పత్రికలు ప్రచురించడం జరిగింది. దీనికి స్పందించిన అధికారులు సోమవారం గుంతలు ఏర్పడిన ప్రదేశాలలో తారు పోసి



సూర్య
30 Oct 2024 - Page 1

గుంతల మయంగా...
సూర్య నగర్ కాలనీ రోడ్డు

హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ పరిధిలో ని సూర్య నగర్ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి విదుదలమయంగా మారింది. ముఖ్యంగా విజయవాడ హైవే రోడ్డు నుంచి ఈ కాలనీకి నేరుగా రోడ్డు ఉండడంతో వాహన రద్దీ ఎక్కువగా ఉంటుంది. కానీ, ఇలా రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో స్థానికులు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఈ రహదారిని సందర్శించి, రోడ్డు వేయించారు. కానీ మూనాళ్ళకే గుంతలు ఏర్పడడంతో కాంట్రాక్టర్ పనితీరు బయటపడుతున్నది. రోజు కాయ కాలనీలోకి వెళ్లే ప్రజలు ఈ రహదారి గుండా వెళుతుండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి, రోడ్డు నిర్మాణం చేపట్టాలని, గుంతలు పూడ్చివేయాలని కోరుతున్నారు.



వెళ్ళిపోయారు. కానీ, వేసిన తారు మొత్తం గుంతలోకి వెళ్ళి పోయి, యధావిధిగా తయారైంది. అధికారుల పనితీరు చూసిన ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. నాణ్యత లేని పనులు చేసి ప్రజాధనం వృధా చేస్తున్న వారిపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# టెక్నాలజీ పెరిగినా.. పుస్తకాలకు ఆదరణ తగ్గదు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):టెక్నాలజీ, ఈబుక్స్, ఆన్‌లైన్ ఎంత పెరిగినా.. పుస్తకాలకు ఆదరణ తగ్గదని 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ గౌరవ సలహాదారులు ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. ఇంటర్నెట్? కాలంలో కూడా పుస్తకాలను చదవే పాఠకులు నిరంతరం పెరుగుతూ ఉంటారని చెప్పారాయన. సోమవారం సోమాజిగూడ ప్రెస్? క్లబ్ లో 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ గౌరవ సలహాదారులను బుక్ ఫెయిర్ కమిటీ సభ్యులు ప్రకటించారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండ రాం, సీనియర్ ఎడిటర్ రామచంద్రమూర్తి, ప్రొఫెసర్ రమా మెల్కొటే ఈసారి నిర్వహించే బుక్ ఫెయిర్‌కు గౌరవ సలహాదారులుగా ఉంటారని బుక్ ఫెయిర్ అధ్యక్షులు యాకూబ్ అధ్యక్షన జరిగిన ఈ మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా బుక్ ఫెయిర్ కమిటీ సభ్యులతో కలిసి 37వ బుక్ ఫెయిర్ లోగోను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ కోదండ రామ్, రామచంద్రమూర్తి రమా మెల్కొటే మాట్లాడుతూ.. హైదరాబాద్ బుక్ ఫెయిర్ తెలుగు రాష్ట్రాల్లో గొప్ప మహొత్సవం అని, సాహితీ ప్రియులు, పాఠకులు, విద్యార్థులు, యువత, ఎంతో మంది ఈ పుస్తక మహొత్సవం కోసం వేచి చూస్తుంటారని అన్నారు. రచయితలను, పాఠకులను కలిపే వేదికగా బుక్ ఫెయిర్ ప్రముఖ్యాన్ని సంతరించుకుందని చెప్పారు. టెక్నాలజీ ఎంత పెరిగినా.. పుస్తకాలకు ఆదరణ తగ్గడం లేదని చెప్పారు. వందలాది పబ్లిషింగ్ సంస్థలు ఈ మహొత్సవంలో పాల్గొంటాయని, ప్రజలు, పాఠకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బుక్‌ఫెయిర్ సెక్రటరీ వాసు మాట్లాడారు. డిసెంబర్ 19 నుంచి 29 వరకూ హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించబోయే బుక్ ఫెయిర్‌కు ప్రజలు తరలిరావాలని కోరారు. సందర్శకుల కోసం అనుకూలమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ప్లాస్టిక్ నిషేధాన్ని పాటిస్తూ.. సందర్శకుల కోసం టికెట్లతో పాటు పుస్తకాల కోసం 'సంచి'ని ఇస్తామని పేర్కొన్నారు. రచయితలు, పబ్లిషర్లు తమ స్టాళ్లను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. పదిలక్షలకుపై పైగా జనం విజిట్ చేస్తారని తెలిపారు. విద్యార్థులకు తమ ఐడీ కార్డులతో ఉచిత ప్రవేశం కల్పిస్తున్నామని ఆయన వివరించారు. వివరాల కోసం 9490099081ను సంప్రదించవచ్చిని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి నారాయణ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్లు కె. బాల్ రెడ్డి, శోభన్ బాబు, జాయింట్ సెక్రటరీలు కె. సురేశ్, ఎం. సూరిబాబు, ఈసీ సభ్యులు జనార్ధన్ గుప్తా విజయారావు, మధుకర్, కోటేశ్వర రావు, శ్రీకాంత్, శ్రీనివాసరావు, సాంబశివరావు, స్వరాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రావెల్ మరియు లైఫ్‌స్టైల్ బ్రాండ్ అయిన స్విస్ మిలిటరీ హైదరాబాద్‌లో తన ఉత్పత్తి శ్రేణిని విస్తరిస్తూ, వినూత్న ట్రావెల్ గేర్ ఎస్ కేయూలను ప్రవేశపెట్టింది

హైదరాబాదు, మేజర్ న్యూస్తన ప్రీమియం మరియు వినూత్న ఉత్పత్తులకు ప్రాచుర్యం పొందిన ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన లైఫ్ స్టైల్ బ్రాండ్ అయిన లిస్విస్ మిలిటరీ, ట్రావెల్ గేర్ విభాగములో, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దక్షిణ భారత మార్కెట్లలో ఒకటైన హైదరాబాదు మరియు చెన్నైలలో, తన ఉత్పత్తి శ్రేణి విస్తరణను ప్రకటించుటకు సంతోషిస్తోంది. ఈ కొత్త శ్రేణిలో వివిధ రంగులలో, ప్రత్యేక లక్షణాలు ఉన్న ట్రావెల్ ఉత్పత్తులు ఉంటాయి. ఇవి పరిశ్రమలో పనితీరు మరియు స్తోమతల విషయములో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతాయి. గత కొన్ని నెలలుగా దక్షిణ భారతదేశములో తన ఉనికిని విజయవంతంగా సుస్థిరం చేసుకున్న స్విస్ మిలిటరీ, అధిక-నాణ్యత కలిగిన లగేజ్ కొరకు పెరుగుతున్న డిమాండ్ కు స్పందనగా, ఇప్పుడు కొత్త ట్రావెల్ గేర్ ఎస్?కేయూలను ప్రవేశపెడుతోంది. ఉత్పత్తి శ్రేణిని విస్తరించాలనే నిర్ణయం పెరుగుతున్న కొనుగోలు శక్తి, దేశీయ తయారీని బలోపేతం చేయటానికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు మరియు అభివృద్ధి చెందుతున్న ఈ-కామర్స్ రంగము మొదలైన లక్షణాలతో ఉన్న భారతదేశపు విస్తృత మార్కెట్ ల్యాండ్?స్కేప్ ద్వారా స్ఫూర్తి పొందింది. 2024లో, భారతదేశపు లగేజ్ %డ% బ్యాగ్స్ మార్కెట్ విలువ %ఖూవి%15.04 బిలియన్లుగా అంచనావేయబడింది. 2024 నుండి 2028 వరకు దీనిపై 5.21% వృద్ధి రేటు ఆశించబడుతోంది. ప్రముఖంగా, భారతీయ వినియోగదారుల ఆకాంక్షలకు తగినట్లుగా స్విస్ మిలిటరీ మార్కెట్ అమ్మకాలలో 87% విలాసవంతం-కాని ఉత్పత్తులు ఉంటాయని ఆశించబడుతోంది. శ్రీ. అనూజ్ సాహ్నీ, మేనేజింగ్ డైరెక్టర్, స్విస్ మిలిటరీలి , ఇలా పేర్కొన్నారు, "స్విస్ మిలిటరీ తన ఆవిష్కరణల ప్రయాణాన్ని కొనసాగిస్తున్న తరుణంలో, దక్షిణ భారతదేశములో మా ట్రావెల్ గేర్ ఉత్పత్తుల విస్తరణను ప్రకటించుటకు నేను ఎంతో సంతోషిస్తున్నాను. గత కొన్ని నెలలు మా బ్రాండ్ కు చాలా విశిష్టమైనది మరియు మా రీటెయిల్ భాగస్వామ్యాల ద్వారా చెన్నై మరియు హైదరాబాదు మార్కెట్ల నుండి మేము అందుకున్న అభిమానానికి మేము ఎంతో విధేయత కలిగి ఉంటాము. ఉత్కృష్టత మరియు స్తోమతలకు ఉన్న నిబద్ధతతో మేము మా వినియోగదారుల ఆకాంక్షలను




నెరవేర్చడమే కాకుండా అంతకు మించి అందించాలనేది మా లక్ష్యము. ఈ తాజా సేకరణ ప్రతి ప్రయాణము అత్యధిక సౌకర్యము మరియు స్టైల్ కలిగి ఉంటాయని నిర్ధారిస్తూ అసమానమైన నాణ్యత మరియు పనితీరును అందించాలనే మా అంకితభావాన్ని సూచిస్తుంది."

తదుపరి అభివృద్ధి కొరకు స్థానికంగా ఉన్న పెద్ద పెద్ద రీటెయిలర్స్ ద్వారా పంపిణీని పెంచడముపై దృష్టి కేంద్రీకరించబడుతుంది, దీనితో ఆ ప్రాంతమంతా వినియోగదారులకు స్విస్ మిలిటరీ ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయి. "దక్షిణ భారత మార్కెట్ లో మా ఉనికిని విస్తరించడం అనేది వివేకవంతులైన మా వినియోగదారులకు సేవలను అందించాలనే మా నిబద్ధతలో ఒక ముఖ్యమైన ముందడుగు. పంపిణీ ఛానల్స్ మరియు పెద్ద పెద్ద రీటెయిలర్స్ తో వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా, మేము చెన్నై మరియు హైదరాబాదులో మా ప్రీమియం ఉత్పత్తుల లభ్యతను పెంచాలని ఆలోచిస్తున్నాము." అని శ్రీ సాహ్నీ చెప్పుకొచ్చారు.

మూడు దశాబ్దాలకు పైగా ఉన్న గొప్ప చరిత్ర మరియు 26 దేశాలలో ప్రపంచవ్యాప్త ఉనికితో, భారతదేశములో ప్రారంభించినప్పటి నుండి స్విస్ మిలిటరీ, దేశీయ మార్కెట్ లో ఒక ప్రముఖ బ్రాండ్ గా తనను తాను నిరూపించుకుంది. దక్షిణ భారతదేశములో బ్రాండ్ దృష్టి కేంద్రీకరించడం అనేది ఈయూ వెలుపల అతిపెద్ద మార్కెట్లలో ఒకదానిలో వినియోగదారులకు సేవలందించుటకు తన నిబద్ధతను నొక్కి చెప్తుంది.

## గ్రామ కంఠంలో ఉన్న రహదారిని ఆక్రమించి ఇంటినిర్మాణం కోసం యత్నం

### రాహాదారిని ఆక్రమణ నుండి కాపాడేందుకు చెర్యలు చేపట్టాలని ప్రజావాణిలో డి. సి. కీ. పిర్యాదు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ వాసవి ఎంక్లెవ్ లోగల గ్రామ కంఠం లో ఉన్న రాహాదారిని కొందరు వ్యక్తులు ఆక్రమించి ఇంటి నిర్మాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అట్టి ప్రయత్నాన్ని వెంటనే ఆపి వేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజావాణి లో భాగంగా సోమవారం వాసవి కాలనీ వాసులు ఆల్వాల్ డి. సి. కీ పిర్యాదు చేశారు. వాసవి కాలనీ లో వర్షాకాలంలో వచ్చే వరదనీటిని అరికట్టెందుకు, గ్రామ కంఠం లో ఉన్న రహదారి ఆక్రమనను అడ్డుకోవాలని వారు పిర్యాదులో పెర్కున్నారు.కాలానిలో ఉన్న గ్రామ కంఠం రహదారి గతంలో బాలాజీ శ్రీ వెంకటేశ్వర దేవాలయం నుండి పశువుల దవా ఖానా వరకు దారి ఉండేదని, వారు పిర్యాదులో పేర్కొన్నారు. గ్రామ కంఠం రహదారి వాసవి ఎంక్లేవ్ లో అనగా పశువుల దవాఖానా వెనుక భాగం 125 అడుగుల పొడవు, 30 అడుగుల వెడల్పు ఉండేదని, అట్టి దారిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి ప్లాట్లు చేసి ఇండ్లను నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వివరించారు. వారు వారి ప్రయత్న లో భాగంగా ఇటీవల జే. సి. బి. తోరహదారిలో ఉన్న స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణజం చేపట్టెందుకు ప్రయత్నించడం జరిగిందని కాలనీ వాసులం వెళ్లి అడ్డుకున్నామని చెప్పారు. ఈ విషయమైన ఆల్వాల్ ఉప -కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కీ పిర్యాదు చేసిన వారిలో వాసవి ఎంక్లేవ్ అధ్యక్షులు జి. సురేందర్ రెడ్డి, కార్యదర్శి పి. కృష్ణారెడ్డి, కాలనీ గౌరవ అధ్యక్షులు పెద్ది రమేష్, ఇతరులు ఉన్నారు. పిర్యాదుపై స్పందించిన డి. సి. శ్రీనివాస్ రెడ్డి ఇంజనీరింగ్ విభాగం అధికారికి కాలనీ లో వరదనీతి సమస్య పరిష్కారానికి అవసరమగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ కంఠం రహదారి సమస్యను పట్టణ ప్రణాళికా విభాగం అధికారికి వివరించి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## కుల గణనకు వచ్చే అధికారులకు వీర శైవ లింగాయత్ అని చెప్పాలి-ప్రచార సమితి కడ్లి రాజశేఖర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకుల గణనకు వచ్చే అధికారులకు వీర శైవ లింగాయత్ అని చెప్పాలని,వీర శైవ లింగాయతులు రాజకీయంగా రింతగా ఏదగేందుకు కుల గణనకు సర్వే ఎంతో ఉపయోపడుతుందని రాష్ట్ర వీర శైవ ధర్మ ప్రచార సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడ్లి రాజశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం కోఠిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కడ్లి రాజశేఖర్ మాట్లాడుతూ వీర శైవ లింగాయత్‌లు రాజకీయంగా,విద్యాపరంగా, ఆర్థికంగా ఏదగాలంటే కుల గణన సమయంలో తామంతా వీర శైవ లింగాయత్‌లను ఒక్కో ప్రాంతంలో ఒక్కోలా పిలుస్తారని,కొన్ని ప్రాంతాల్లో లింగాయత్‌లేఅని ఆయన చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్రా ప్రాంతంలో కొన్ని చోట్లబలిజలు ఉన్నారని,తెలంగాణ రాష్ట్రంలో బలిజలు లేరని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణనను చేపట్టడం ఎంతో అభినందనీయమని,బి.సి. కుల గణనను చేపట్టేందుకు శ్రీకారంచుట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. కుల గణనకోసం ఇంటింటకివచ్చే అధికారులకు వీర శైవ లింగాయత్ అని మాత్రమే చెప్పాలని ఆయన కోరారు. అందరు వీర శైవ లింగాయత్‌అని చెబితేనే, రాష్ట ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు,ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎంతో అవకాశం కలుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంకూడా వీరశైవ లింగాయత్‌లకు రాష్ట్ర కార్పొరేషన్లకు చైర్మన్లుగా నియమిస్తేనే, తమ కులానికి తగిన సముచిత స్థానం కల్పించి గౌరవించినట్లు అవుతుందన్నారు. తమ కులానికి ప్రత్యేకమైన కుల వృత్తిలేదని,వ్యవసాయం,చిరు వ్యాపారం,ఉద్యోగం ఇలా ఏది చేస్తే అదే వృత్తిగా అధికారులకు తెలియజేయవల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర వీరశైవ ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు దిగంబరరావు,రాష్ట్ర ఫెడరేషన్ నాయకులు సులుగంటి సిద్దేశ్వర్,నర్సింహులు,ముక్తా శ్రీశైలం,నీలప్ప,సంజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బేగంబజార్ మార్వాడి హిందీ విద్యాలయం ప్రాంతంలోగల చారిత్రాత్మకమైన శ్రీజగన్నాథ్ మఠ్‌లో ఘనంగా అన్నకూట్ కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దీపావళి పండుగ,కార్తీక మాసంను పురస్కరించుకుని బేగంబజార్ మార్వాడి హిందీ విద్యాలయం ప్రాంతంలోగల చారిత్రాత్మకమైన శ్రీజగన్నాథ్ ద్వార్‌మఠ్ ఖాకీ అఖాడా ప్రాంగణంలో మఠాధిపతి శ్రీ బాలయోగి బ్రహ్మర్షి శ్రీ అమృత్‌దాస్ మహరాజ్ ఖాకీ ఆధ్వర్యంలో అన్నకూట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మఠాధిపతి శ్రీ బాలయోగి బ్రహ్మర్షి శ్రీ అమృత్‌దాస మహరాజ్ ఖాకీ భక్తులకు ఏలాంటి అసౌకర్యం కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తునలు ఆయన ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ పూజ కార్యక్రమంలో లంగర్‌హౌజ్ సంఘం శ్రీరామచంద్ర మఠం మఠాధిపతి రాహుల్‌దాస్ మహరాజ్‌తోపాటు పలువురు స్వాములు పాల్గొన్నారు.

## పావన ఇండస్ట్రీస్ లిమిటెడ్‌లో రికార్డు ఆదాయ వృద్ధిని సాధించింది....

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రముఖ ఆటోమోటివ్ విడిభాగాల తయారీదారు పావ్నా ఇండస్ట్రీస్ లిమిటెడ్ 30 సెప్టెంబర్ 2024తో ముగిసిన రెండవ త్రైమాసికంలో అనూహ్య ఆర్థిక వృద్ధిని నమోదు చేసింది. 28 అక్టోబర్ 2024న జరిగిన బోర్డు మీటింగ్‌లో ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను ఆమోదించిన ఈ సంస్థ, ముఖ్యమైన వృద్ధి సంకేతాలతో వృద్ధి ప్రదర్శించింది.

30 సెప్టెంబర్ 2024తో ముగిసిన త్రైమాసికంలో, పావ్నా ఇండస్ట్రీస్ కార్యకలాపాల ద్వారా రూ. 7,952.26 లక్షల ఆదాయాన్ని సాధించింది, ఇది గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 16% వృద్ధి.

పావ్నా ఇండస్ట్రీస్ బోర్డు, కన్వర్టిబుల్ వారెంట్ల ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా సుమారు రూ. 410.81 కోట్ల నిధులను సమీకరించడానికి ఆమోదం తెలిపింది. ఈ కేటాయింపులో ప్రధానంగా యునికో గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్ లిమిటెడ్, నెక్స్‌పాక్ట్ లిమిటెడ్, నార్త్ స్టార్ ఆపర్చునిటీస్ ఫండ్ , ఎమినెన్స్ గ్లోబల్ ఫండ్ , డైనమిక్ ఫండ్స్ లిమిటెడ్ వంటి విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఉన్నాయన్నారు.అదనంగా, చెల్లించిన ఈక్విటీ మూలధనంలో 49% వరకు హోల్డింగ్ పరిమితిని పెంచడాన్ని బోర్డు ఆమోదించింది, ఇది కంపెనీ అంతర్జాతీయ పెట్టుబడుల అవకాశాలను విస్తరించడంలో మైలురాయి కానుంది.

సూర్య
www.suryaa.com
మంగళవారం
5 నవంబర్ 2024

# జీర్ణావస్థలో ఉన్న వనస్థలిపురం శాఖా గ్రంథాలయానికి నూతన భవనం నిర్మించాలి

## తెలంగాణ అధ్యయణ వేదిక



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః జీర్ణావస్థలో ఉన్న వనస్థలిపురం శాఖా గ్రంథాలయానికి నూతన భవనం నిర్మించాలని తెలంగాణ అధ్యయన వేదిక డిమాండ్ చేస్తుంది. తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్తు అధీనంలో నేడు రాష్ట్రంలో 670 గ్రంథాలయ శాఖలు ఉన్నాయని, పాఠక జన ఆలోచనలకు పదును పెట్టి సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపంచే గ్రంథాలయాలు అనేకం ఉన్నాయని, నేడు వసతుల లేమితో వెల వెల పోతున్నాయని వారు తెలిపారు. తెలంగాణ అధ్యయన వేదిక కన్వీనర్ కట్టా భగవంతరెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు సోమవారం ఎన్జీఓస్‌కాలనీలోని వనస్థలిపురం శాఖా గ్రంథాలయాన్ని సందర్శించి పరిశీలించారు. వనస్థలిపురం శాఖా గ్రంథాలయం 1991వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి నెదురుమల్లి జనార్దన్‌రెడ్డి చే ప్రారంభించబడిందని, 33 సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఈ గ్రంథాలయానికి నేటికి వసతులతో కూడిన సొంత భవనం లేదని, ఎన్జీఓస్‌కాలనీ కో ఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ వారి రేకుల షెడ్డులో ఉన్న గ్రంథాలయం శిథిలావస్తలో ఉందని వారు తెలిపారు. సిమెంట్ రేకులు పగిలి లోపలికి నీళ్లు చేరుతున్నాయని వారు వాపోయారు. పాడైపోయిన కిటికీల నుండి పాములు, తేళ్లు చేరుతున్నాయని వారు వివరించారు. గోడలు నెమ్మటిల్లి క్షీణ దశలో ఉన్నాయని, గాలి వెలుతురు లేని దుస్థితి, పాఠకులకు అవసరమైన కుర్చీలు, టేబుల్‌లు, ఇతర సౌకర్యాలు అరకొరగానే ఉన్నాయని వారు తెలిపారు. 33 సంవత్సరాల క్రితం కేవలం రెండు మూడు కాలనీలుగానే ఉన్న వనస్థలిపురం నేడు 2 వందల కాలనీలతో పది లక్షల జనాభాతో విస్తరించి ఉందని వారు పేర్కొన్నారు. పాఠకుల అవసర నిమిత్తం పెద్ద గ్రంథాలయం నిర్మాణం ఆవశ్యకత నెలకొని ఉందని, ఎన్జీఓస్‌కాలనీ కో ఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ వాఉ గ్రంథాలయ నిర్మాణం కొరకు 4 వందల గజాల స్థలం కెటాయించారని, భవన నిర్మాణానికి ప్రభుత్వం 60 లక్షల రూపాయల మంజూరు చేసినా కానీ అనేక సాంకేతిక లోపాల మూలంగా గ్రంథాలయ భవన నిర్మాణం ఆగిపోయిందన్నారు. జన బాహుల్య ప్రయోజనార్దం స్థానిక ప్రజా ప్రతినిధులు, అయిన ఎంపి, ఎమ్మెల్యే, కార్పోరేటర్లు, గ్రంథాలయ పరిషత్ ప్రతినిధులు, అధికారులు, ప్రజా సంఘాలు, విద్యార్ది, యువజన సంఘాలు స్పందించి గ్రంథాలయ భవన నిర్మాణానికి కృషి చేయాలని తెలంగాణ అధ్యయణ వేదిక సమన్వయ కర్త కట్టా భగవంతరెడ్డి, సభ్యులు బిజిఎం రెడ్డి, అనసూయ, సాయికుమార్, జగన్మోహన్, బుచ్చిరెడ్డి, గోవర్దన్, బ్రహ్మాచారి, భాస్కర్‌రాజు తదితరులు విజ్ఞప్తి చేశారు.

# విశ్వసించగల రియల్ ఎస్టేట్ బ్రాండ్ గా బీబీజీ - బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ సీఎండీ మల్లికార్జున రెడ్డి

హైదరాబాద్, మేజర్ న్యూస్ : రియల్ ఎస్టేట్ రంగంలో విశ్వసించగల బ్రాండ్ బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ (బీబీజీ) అని సంస్థ సీఎండీ ఎంవీ మల్లికార్జున రెడ్డి తెలిపారు. బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ 2007లో స్థాపించబడిందన్నారు. హైదరాబాద్‌లో ప్రధాన కార్యాలయం కలదన్నారు. ప్లాట్ డెవలప్‌మెంట్‌లో హైపర్ స్పెషలైజ్డ్ ఆర్గనైజేషన్‌గా స్థిరపడిందన్నారు. ఇది భారతీయులు భూమిపై పెట్టుబడి పెట్టే విధానాన్ని మారుస్తుందన్నారు. 21 క్లస్టర్లలో 240 ప్రాజెక్ట్‌లతో 1.4 లక్షల కస్టమర్లకు భూమి రూపంలో నిజమైన సంపదను అందిస్తుందన్నారు. ఇరవై వేల వ్యాపార సహచరుల ఆర్థిక స్వాతంత్ర్యానికి దోహదపడిందని పేర్కొన్నారు. మూడు వందల మంది ఉద్యోగుల కెరీర్ వృద్ధిని ప్రోత్సహించిందన్నారు. విద్య ద్వారా రెండు లక్షల మంది బాలికలకు సాధికారత కల్పించామని తెలిపారు.

షాద్‌నగర్, సదాశివపేట, యాదగిరిగుట్ట, షాబాద్, విశాఖపట్నం, విజయవాడ, రాజమహేంద్రవరం, ఖమ్మం, నెల్లూరు, ఒంగోలు తదితర ప్రాంతాలలో విస్తరించిందన్నారు. ప్రతి ప్రాజెక్ట్‌తో ఉద్యోగులకు దీర్ఘకాలిక ఉపాధి అవకాశాలను సృష్టించే నిపుణులను నియమించిందని తెలిపారు. సంపద అనేది కేవలం ఆర్థిక పరంగా మాత్రమే కాకుండా భద్రత, కలలు, భవిష్యత్తు అవకాశాలలో కుటుంబాలకు అందించబడుతుందని తెలిపారు. భారతీయ కుటుంబాల భవిష్యత్తును సురక్షితంగా ఉంచడంలోనూ కలలను సాకారం చేసుకోవడంలోనూ సహాయపడుతుందని పేర్కొన్నారు. బిల్డింగ్ బ్లాక్ గ్రూప్ పనితీరు, జవాబుదారీతనం, సమగ్రత, గౌరవం ప్రధాన విలువలు ప్రతి ప్రాజెక్ట్ వెనుక మార్గదర్శక సూత్రాలు అన్నారు. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ పట్ల నిబద్ధతతో 'బీబీజీ ఫౌండేషన్'ను 2019లో స్థాపించామన్నారు. ఈ ఫౌండేషన్ ద్వారా గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లోని బాలికలకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా వారికి సాధికారత కల్పించడంపై దృష్టి పెడుతున్నామని తెలిపారు. ఈ ఫౌండేషన్ ద్వారా ఇప్పటి వరకు రెండు లక్షల మంది బాలికలకు సాధికారత కల్పించామని పేర్కొన్నారు. ఇది బాలికల కుటుంబాల జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేస్తుందన్నారు. 2040 నాటికి ఇరవై లక్షల మంది ఆడపిల్లలకు సాధికారత కల్పించడం ఫౌండేషన్ లక్ష్యమన్నారు. సురక్ష, స్వశక్తి, అహ్లాద, ప్రేరణ, భరోసాతో సహా చొరవ కార్యక్రమాలు విద్యా అవకాశాలను మెరుగుపరచడమే కాకుండా ఉపాధ్యాయులు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, సామాజిక కార్యకర్తలకు ఉద్యోగాలను కూడా సృష్టించాయని తెలిపారు. బిల్డింగ్ బ్లాక్ గ్రూప్ బ్రాండ్ బహుళ ప్రతిష్టాత్మక ప్లాట్‌ఫారమ్‌లలో గుర్తించబడిందన్నారు. 2022, 2023లో ది ఎకనామిక్ టైమ్స్ బెస్ట్ రియాల్టీ బ్రాండ్‌ను అందజేసిందన్నారు. నాణ్యత, కస్టమర్ సేవ, నైతిక వ్యాపార పద్ధతుల పట్ల దాని తిరుగులేని నిబద్ధతకు గుర్తింపుగా నిలిచిందన్నారు. వరుసగా మూడోసారి బీబీజీ ఈటీ నొ నుంచి 2024 బెస్ట్ రియాల్టీ అవార్డును పొందిందన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో అగ్రగామిగా తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుందన్నారు.



# వెంగళరావునగర్‌లో ఘనంగా కార్తీక మాసోత్సవములు

## శివయ్యకు ప్రత్యేక పూజలు చేసి తరించిన భక్తులు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: కార్తీక మాసం సందర్భంగా వెంగళరావునగర్‌లోని శ్రీ రామాంజనేయ స్వామి దేవస్థానంలో ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల ఆలయంలో కార్తీక మహోత్సవాలు నిత్యం ఘనంగా జరుగుతున్నాయి. ఈ మేరకు శివయ్యకు అత్యంత ప్రీతి పాత్రమైన సోమవారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కేవీఆర్ వెంకటరత్నం మాట్లాడుతూ శివకేశవులకు అత్యంత ప్రీతికరమైన ఈ మాసములో దానంగానీ, జపంగానీ, పూజగానీ చేసిన విశేషములైన ఫలము లభిస్తుందని వివరించారు. అంతేగాక అభిషేక ప్రియుడైన ఈశ్వరునికి 'ఓం నమః శివాయ' అనే పంచాక్షరీ నామాన్ని ఉచ్చరిస్తూ అభిషేకం నిర్వహించిన కోటి యజ్ఞాలు చేసిన ఫలము దక్కుతుందన్నారు.

# విలువలతో కూడిన విద్య అవసరం




ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :అరోరా పీజీ కాలేజీలు నాంపల్లి, పంజాగుట్ట బ్రాంచి ల ఆధ్వర్యంలో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ రవీంద్ర భారతిలో నిర్వహించారు. ప్రొఫెసర్ బీ.శ్రీనగేష్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఆర్టిఫీషియల్ ఇంతలెజెన్స్ కాలంలో విద్యార్థులు టెక్నాలజీ పై పట్టు సాధించాలని పోటీకి నిలిచేలా నైపుణ్యాలు సాధించాలని కోరారు.ప్రపంచవ్యాప్త పోటీలో నిలిచి గెలవాలని ఆరోరా బ్రాండ్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఐ పీ ఎస్ విశ్వప్రసాద్ మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదలతో విద్యార్థులు విజయాలు సాధించాలని కోరారు.ఆరోరా విద్యాసంస్థల కార్యదర్శి నిమ్మటూరి రమేష్ బాబు మాట్లాడుతూ విలువల భూమికగా చదవాలని కోరారు.మన సంప్రదాయాలు సాహిత్యం వేదాలు పురాణాలు నేర్పే జ్ఞానం మనకు స్ఫూర్తి అన్నారు.విద్యార్థుల ఆదర్శాలు ,గురు శిష్య సంబం ధాలు, ఋషి సంప్రదాయాలు గూర్చి సోదాహరణంగా ప్రసంగించారు.ప్రదోష చంద్ర ,డాక్టర్ తన్వి ఆరోరా పాల్గొన్నారు.వివిధ పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు.విద్యార్థుల ఆటా పాటాలారించాయి.

# మాల మహానాడు సన్నాహక సమావేశంలో పాల్గొన్న మాల మహానాడు నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈనెల 11వ తేదిన ఇబ్రహీంపట్నంలో మాల మహానాడు ఆధ్వర్యంలో వర్గీకరణ విషయంపై నిర్వహించే బారీ బహిరంగ సభను దిగ్విజయం చేసేందుకుగాను సోమవారం ఇబ్రహీంపట్నం తుర్కగూడెం గ్రామంలో సుమారు 100 మందితో ప్రత్యేకంగా బహిరంగ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు మహిళలు,పురుషులు,యువకులు,ఉద్యోగులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ సమావేశంలో బహిరంగ సభ కన్వీనర్ లకుమాళ్ళ మారయ్య,గ్రూప్-1 అధికారి బాలచందర్,రిటైర్డు తహసిల్దార్ ఎస్.పి.ఆర్.మల్లేష్‌కుమార్,హనుమండ్లు కృష్ణ, అంగధకుమార్,గోరంటీ యాదయ్య,ఆర్టీసి డి.వి.ఎం. రాములు,సంగి,హయత్‌నగర్ సంగి జంగంలు పాల్గొని త్వరలో నిర్వహించే మాల మహానాడు బహిరంగ సభను దిగ్విజయం చేసేందుకు పెద్ద సంఖ్యలో ఇబ్రహీంపట్నంకు తరలివచ్చి, కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని వారు కోరారు.

## సర్వమతాల సమ్మేళనానికి ప్రతీకగా ఉర్సు ఉత్సవాలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మత సామరస్యానికి ప్రతీక వైషమ్యాలకు చరమగీతిక సర్వమతాల సమ్మేళనానికి ప్రతీకగా ఉర్సు ఉత్సవాలు. 128 చింతల్ డివిజన్ పరిధిలోని హెచ్‌ఎంటి కాలనీలో హజరత్ జిందా షా మాదర్ దర్గా వద్ద నిర్వహించబోయే ఉర్సు ఉత్సవాలకు, హెచ్‌ఎంటి జిందాషా కమిటీ వారు ఏర్పాటు చేసిన సమావేశానికి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, హజరత్ జిందాషా మాధర్ దర్గా సలహాదారులు కె.యం.ప్రతాప్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, కమిటీ వారికి పలు సలహాలు, సూచనలను చేశారు. కమిటీ వారికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో హజరత్ జిందాషా మాదర్ కమిటీ అధ్యక్షులు ఖాదర్, దర్గా ముత్వల్లి ఎస్ కె.బాబుమియా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ జలీల్ ఖాన్, మాజీ వార్డ్ మెంబర్ పాష, ఎండి.నిజాం, ఎండి.షాకీర్, వాజీద్, ముంతాజ్, సయ్యద్ ఫిరోజ్, జావీద్, ముజ్జు, తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ చైర్మన్‌కు సత్కారం



కె.పీ.హెచ్.బీ కాలనీ, మేజర్ న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గం నూతన చైర్మన్గా నియమితులైన టివి5 చైర్మన్ ను సోమవారం జూబ్లీహిల్స్ లోని ఆయన కార్యాలయంలో కలిసి శాలువా కప్పి బొకే ఇచ్చి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కట్టా నరసింగరావు, షేక్ సత్తార్, కొండూరి నారాయణరాజు, కొల్లూరి శ్రీనివాస్, సిరిపురపు మధు, ముప్పాళ్ళ సాంబశివరావు, దొడ్డి రంగస్వామి, ఆళ్ల నాగార్జున, కోటి తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నారెడ్డి రాజేశ్వర్ రెడ్డి మాతృమూర్తి నారెడ్డి కమల మృతి చెందారు. వెంటనే సమాచారం తెలుసుకున్న నగర మాజీ మేయర్ బొంతు రాంమోహన్ సిద్దిపేట్ నియోజకవర్గం కృష్ణాపూర్ లోని స్వగృహంలో కమలమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి,రేగిళ్ల సతీష్ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్,శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.